REGD. NO. 40A　　　　విడిప్రతి 0-2-0　　　　6-7-56 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 28 ⁑ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 27

# ఆంధ్రనాటకకళారంగంలో మేరుపర్వతం స్థానం

## తన యీ సాంప్రదాయాన్ని శాశ్వతంగా నిల్పాలని శ్రీ గోపాలరెడ్డి

### తిరుపతి విశ్వవిద్యాలయంలో నాటక కళకు ప్రోత్సాహం లభించగలదని సూచన

### నాటక కళాభివృద్ధి కమిటీ నివేదిక ప్రకటించగలమని వాగ్దానం

ఈ నెల 1 తేది ఆదివారం సాయంకాలం 6-30 గంటలకు నెల్లూరు పుర మందిరమున, ప్రఖ్యాత నటులు, 'నటకావతంస' బిరుదాంకితులు, "పద్మశ్రీ" విరాజితులు శ్రీ స్థానం నరసింహారావుగారి సన్మానసభ అత్యంత వైభవోపేతంగా, విజయవంతంగా జరిగింది. సభలో, స్థానిక పురప్రముఖులు, పండితులు, నటకులు, నాట్యకళాభిమానులు, నాయకులు, ఆబాలగోపాలం పాల్గొన్నారు. పుర మందిరం ప్రజా సమూహంతో క్రిక్కిరిసి పోయింది. అనేకమంది మహిళలు సభకువిచ్చేసి, సదస్సుకు శోభను చేకూర్చిరి. ఆంధ్ర ముఖ్య మంత్రి గౌ. డాక్టరు శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారు అధ్యక్షత వహించారు. రామ్ మోహన్ ప్రార్థన పలికిరి.

#### శ్రీ శివరామయ్య

మొదట సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ తూములూరు శివరామయ్యపంతులుగారు శ్రీ స్థానం నరసింహారావు, ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, సదస్యులకు స్వాగతం పలికిరి. నెల్లూరు పౌరులు, కళాభిమానుల తరఫున యీ సన్మానం ఏర్పాటు చేయబడింది. శ్రీ స్థానం నరసింహారావుగారిని నెల్లూరు వారు గౌరవించుటకు అనేక కారణాలు గలవన్నారు. శ్రీ స్థానంవారు నెల్లూరునుపరిచితులనిరి. పూర్వం శ్రీ కస్తూరిదేవి విద్యాలయ సహాయార్థం, నెల్లూరులోనేగాక యితర మండలములలో కూడ ఎన్నియో నాటక ప్రదర్శనములిచ్చి సాయపడిరని చెప్పారు. అంతియే గాక, నెల్లూరువారు నాటక కళారాధకులు అయినందున, నెల్లూరువారైన కీ. శే. ముత్తరాజు సుబ్బారావుగారి కృష్ణతులాభారం నాటకములో సత్య పాత్రను ధరిస్తు శ్రీ స్థానం వారు నెల్లూరువారితో సాన్నిహిత్యం పొంది యుండిరని చెప్పిరి. శ్రీకృష్ణతులాభార నాటకమును ప్రదర్శించి, శ్రీ స్థానం నరసింహారావు "పద్మశ్రీ" బిరుదమునుపొంది కళాదేవికి కీర్తి దెచ్చారన్నారు. అవిధముగా కీ. శే. ముత్తరాజు సుబ్బారావుగారికి తన కీర్తిలో కొంతపంచి యిచ్చారని చెప్పిరి.

శ్రీ శివరామయ్యగారు, ఆంధ్రదేశంలో



'పద్మశ్రీ' శ్రీ స్థానం

## 'పద్మశ్రీ' స్థానంకు నెల్లూరులో ఘన సన్మానం

నాటకములను మూడు రకములుగా విభజించవచ్చునన్నారు. (1) ధర్మవరం కృష్ణమాచార్యులుగారధ్వర్యమున సుగుణవిలాససభ వారు ఎక్కువగా నాటక కళాసేవచేశారని చెప్పారు. (2) నెల్లూరులో ఆంధ్రభాషాభిమానసంఘము, ఆంధ్రసభవారు వేదం వెంకటరాయశాస్త్రిలవారి అధ్వర్యమున మంచి శిక్షణపొంది లక్షణసహితముగా నాటకములు ఆడియున్నారని చెప్పారు. (3) సర్కారు జిల్లాలలో వేరుపద్ధతిగా నాటకములాడుచున్నారని, కాని ఆ పద్ధతి నెల్లూరువారికి పరిచయం లేదని అన్నారు. నెల్లూరు నాటకాలలో ప్రత్యేకత గలదనిరి. శ్రీ కోలస్వామి అయ్యంగారు, బళ్ళారి రాఘవగారిలు నాటకరంగమున కొన్ని సాంప్రదాయములను నెలకొల్పియున్నారనీ, వారి స్థానమునందుకొనుటకు వాటిని కాపాడవలసిన ధర్మము నేటి నాటక కళారాధకులపై కలదన్నారు. శ్రీ నరసింహారావుగారు తనవంటి నటులను తయారుచేయలేకపోవడం విచారకరమన్నారు.

నేటి నాటకరంగ దుస్థితికి, ఆర్థిక అభావము, ఒకరికతక్కువ, సినిమాలపోటీ కారణములని శ్రీ శివరామయ్యగారుచెప్పిరి. కళాభిమానులైన ముఖ్యమంత్రి మనకు పెద్దలైనాటక కళాభివృద్ధి సులభంగా జరుగగలదన్నారు.

శ్రీ కోలస్వామయ్యంగారు, బళ్లారి రాఘవగారలవలె శ్రీ స్థానం నరసింహారావుగారికి నాటకరంగమున ప్రత్యేకస్థానము లభించిందని శ్రీ శివరామయ్యగారన్నారు. శ్రీ స్థానంవారికి నెల్లూరులో యీ ఘనసన్మానం జరగడం నెల్లూరుమండలీయులకు గర్వకారణమన్నారు. కళారాధకులు, సాహిత్యోపాసకులు, కళాపోషకులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యీ సభకు అధ్యక్షతవహించుట మన భాగ్యమన్నారు.

#### శ్రీ గోపాలరెడ్డి

సమ్మాట అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉపన్యసిస్తూ యిట్లనిరి:

"ఇంచుమించు వానప్రస్థాశ్రమంలోవున్న శ్రీ స్థానం నరసింహారావుగారిని మరలా గృహస్థాశ్రమంలోనికి పెద్దలు తీసుకొని వచ్చినందుకు సంతోషం. శ్రీ నరసింహారావుగారు 'పద్మశ్రీ' గౌరవాన్ని పొందినతర్వాత వారిని స్వయంగాఅభినందించే భాగ్యం నాకు యివ్వటకలగడం ముదావహం. 'పద్మశ్రీ' ఒక బిరుదుకాదు. అదొక అవార్డు. బ్రిటిష్‌పాలకులహయాంలో యిచ్చే నైట్‌హుడ్ అంటే శౌర్యమునకు యిచ్చే బిరుదుతో సమానం. ఆంధ్రదేశములో యీ బహుమతిని పొందినవారు శ్రీ స్థానం నరసింహారావుగారొక్కరే. ఇది మనకెంతయు ఆనందదాయకం, గర్వకారణం. శ్రీ నరసింహారావుగారు ఆంధ్రదేశంలో ప్రజల అభిమానమును పొందగలిగారు. ఇక్కడ నేడు ప్రజలతో క్రిక్కిరిసినసభయే, స్థానంవారిపట్ల ప్రజల ఆదరాభిమానాలకు నిదర్శనం. వారిని సన్మానంచేయడం మనకూ, ప్రత్యేకించి నాకూ కూడా సంతోషదాయకం.

—కాలం 12 వ పేజీలో

... డర్బీ లాటరీ టిక్కెట్లు ...

ఏా అదృష్టమును ఆహ్వానింపుడు

మొదటి బహుమతి రూ. 700000/- లు.

టిక్కెట్టు 1-8 రూ. 14-0-0 లు.

అక్టోబరు నెలలో జరుగబోవు డర్బీ ముగింపుతేది 29-9-56

డ్రా: 25, 26-10-56 తేదులు. రేసు: 31-10-56 తేది.

1953 నుంచి యిప్పటివరకు మావద్ద టిక్కెట్లు కొన్నవారిలో కొందరు కొన్ని వేల రూపాయిల బహుమతులు పొందిరి. టిక్కెట్లు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

కోకా గోవిందరావు అండ్ సన్సు,

(ఏజంట్లు: ది డర్బీ, ఐరిష్ హాస్పిటల్సు స్వీప్‌స్టేక్ డబ్లిన్, ఐర్లండు)

సంతపేట — నెల్లూరు.

టెలిగ్రాం :: డర్బీస్వీప్.

## ● యు. పి. లో భూపరిమితి అక్కర్లేదట!
## ● కమ్యూనిజంపై కార్మికుల తిరుగుబాటు

* * *

మన ప్రధాని నెహ్రూగారి రాష్ట్రంలో భూమికి పరిమితిఅక్కర్లేదని ఈమధ్య సమావేశమయిన యు. పి. మంత్రివర్గం నిర్ణయించింది. దీనికి కారణాలు మహావింతగా చెప్పారు. అధికోత్పత్తిని పెంపొందించను ప్లానింగుకమిటీ వ్యవసాయమునకు కొన్ని నిబంధనలు తయారు చేశారు. ఆ నిబంధనలను రైతులు అంగీకరిస్తే భూమికి పరిమితి పెట్టనక్కర్లేదన్నారు. భూసంస్కరణాలు రానున్నవని దానితో లేనివారికి కొంతభూమి తప్పకుండా దక్కుతుందని ఆశించిన జవాభాకు మంచివార్త వినిపించింది. ఇదే సాకుతో అన్ని రాష్ట్రములలోను భూసంస్కరణములు ఎగరకొట్ట వచ్చు. చక్కగ వుందిగదూ యీ వాదం! అంతేనండి పరిపాలకులు మనవారైతే - మనకు నష్టం కలగకుండా చేయడం వారికి తెలియదంటారా?

అల్లాగే నిరుద్యోగ సమస్యపై ప్లానింగ్ కమిషన్ ఛీఫ్ మహాలనోబిస్ - ఒకప్రకటనచేస్తూ మనదేశంలో పదిలక్షలమంది నిరుద్యోగులు వుండనే వుంటారని తేల్చారు. అంటే ఇంతకాలంపత్రికలలో వివరాలు ప్రచారంచేసి, లక్షలాదివుద్యోగాలు ఇస్తున్నామనడం అబద్ధమన్నమాట. నిజంలో-ఆంధ్రలో పరిస్థితి అంతేనేమో అనిపిస్తుంది. పదేళ్లు పనిచేసిన హైవేసు మేస్త్రీలు వందలాది పూస్టుఅవుతున్నారట. మరి పత్రికలలో లక్షలాది కొత్తవారి వుద్యోగాలు - అవి వస్తావో - రావోగాని, వున్నవారికి మాత్రం ఖాయంగా వూడిపోవడంజరుగుతూంది. యీ రెంటిమధ్య సమన్వయం చేయటానికి ఏ లెక్కలపండితుడి నయినా నియమిస్తే - వుద్యోగాలువచ్చినా రాకపోయినా, వున్నా వూడినా - లెక్కలోనయినా సుభిక్షతను చూపగలడేమో! వెనుకటికి, రష్యాను గురించి ఒక కథవుండేది. టర్కీతో పోరాడుతున్న రష్యన్ సైన్యాలు వరుస పరాజయం పాలౌతుంటే - గుండె నిబ్బరాన్ని కాపాడను జారు చక్రవర్తి "పశ్చిమ రంగం అంతటా ప్రశాంతంగా వుంది" అని ప్రకటించే వాడట.




క్రొత్త నాణెములు :: నయా పైసా మొదలు రూపాయవరకు వుండు నాణెముల బొమ్మలు యీ చిత్రంలో చూడవచ్చు.

# వ్రాయాలనే వ్రాస్తున్నా

'క్రిటిక్'


### కమ్యూనిజంపై కార్మికుల తిరుగుబాటు

పోలెండులో కార్మికులు "మాకు తిండి పెట్టండి" అని లక్షలాదిమంది వీధులలో పడ్డారు. ప్రభుత్వబలగాలతో సంఘర్షించిన ఆ అభాగ్య శ్రామికులలో చాలామంది చనిపోయ్యారట. ప్రభుత్వ వుద్యోగులు చంపబడ్డారటకూడాను. కమ్యూనిస్టుపార్టీఆఫీసు ధ్వంసం చేయబడిందట. ఏమిటి దీనికికారణం? పోలెండులో ఆహారకొరత, పనిగంటలభారం తీవ్రంగావుంటూంది. భరించలేని కార్మికులు పాతిఅలవాటుకొద్దీ వీధులకెక్కారు. ఇతర ప్రభుత్వాల పడగొట్టను వీధులకెక్కమన్నామే గాని, మేము అధికారంలో వుండేటూడా అంత పనా అంటుంది కమ్యూనిస్టు ప్రభుత్వం పోలండులో. నీవుచెప్పేనవిద్యయే నీరజాక్ష అంటారు కార్మికులు. వుల్లిపాయలుతినడం బ్రాహ్మణత్వానికి అపచారం అని ఇతరులకు చెప్పేటగాని, ఇంట్లోవాడవద్దన్నానా అన్నాడట ఒకవైదీకి. ఆ విషయం కార్మికులకు పోలండులో ఇంకావంటబట్టినట్లులేదు.

నోరు మెదపి-ఇట్లాఅని చెప్పటానికి వీలు లేకుండా-పరిపాలనను పకడ్బందీగాచేస్తుంది కమ్యూనిజం. మరొకపక్షం ఎన్నికలలో నిలబడవీలులేదు. ప్రభుత్వపక్షపు కార్మిక సంఘాలే పెట్టుకోవాలి. వాటిపైనా సభ, సంఘ, సమ్మె హక్కులులేవు. కార్మికసంఘం సిఫారసులేనిది పనిదొరకదు. కార్మికసంఘం ప్రభుత్వఅంగం. ఇక ఎచ్చటికెళ్ళగలరు కార్మికులు? నోరుచేసుకొన్నారా, నోటిదగ్గరకూడు కాస్తాపోతుంది. అంతటితో ఆగదు కమ్యూనిజం. నిర్బంధకార్మిక శిబిరానికి పంపుతుంది. [illegible] అత్యాన్నంగా [illegible] చెయ్యాలి. ఇట్లాంటి ప్రభుత్వంపై తిరగబడటం అంటే [illegible] దానికి ఆ [illegible] పోలండు కమ్యూనిజం ఎంతచక్కగా వుందో తెలిసిపోతుంది. సామాన్యులకోవలో చేరిన [illegible]. కాని పోలండు ప్రభుత్వం, దానిని సమర్థించే విదేశాలేదారు వర్గం ఏం చెప్పుగుందో వింటే నవ్వు వస్తుంది. "శత్రువిజంట్లు-ప్రజలకష్టాలనుఆసరాగాతీసుకొని తిరుగుబాటు చేయించారు." ధిరా! చాలాచక్కనివాదం!

కాల్కాలో - ఖరగ్పూర్లో రైల్వే కార్మికులు సమ్మెలుచేస్తే సరిగ్గా నెహ్రూపండితుడు ఇట్లాంటిమాటలే అన్నారు. అల్లాగే కమ్యూనిస్టు ఇతరదేశాలలో సమ్మెలు-తిరుగుబాట్లు జరిగితే-అచ్చట పరిపాలకులు సరిగ్గా పోలండు ప్రభుత్వ గొంతుకతోనే మాట్లాడారు. కాని మనసోదరులు అట్లాంటివాదనను గోడలెక్కి ప్రతిఘటించారు. "ప్రజల దుర్భర బాధలను పోగొట్టుకొనను, అట్టిశ్రామిక వర్గమునకు మిగిలిన ఆయుధమైన సమ్మె-ప్రదర్శనను-అణాచటంగా, ఇతరపార్టీలు ప్రభుత్వమును పడగొట్టచేసిన కుట్రకింద చిత్రించడం సిగ్గుమాలిగాకుండా - ప్రజావ్యతిరిక్తం" అని ఉద్ఘాటించిరి! ఇప్పుడు సరిగ్గా అట్లాంటి తిరుగుబాటే వారికమ్యూనిస్టులైతే-అదంతా శత్రు ఏజంట్లచర్య అనటంలో నీతివుందాఅని? యీ సోదరులు నిష్పక్షపాత ప్రజాసేవకులైతే, లేక కమ్యూనిజం వారూహించినట్లు భూలోకస్వర్గమునే నిర్మిస్తే - పోలండు కార్మికులకు తెలియలేదాఅని? అది ఏ పేరు పెట్టుకున్నా ప్రభుత్వం దాని చర్యలు ప్రజాకంటకమయినప్పుడు ప్రజలు తిరగబడతారు. దానికి ఎవరి సర్టిఫికేటు అక్కర్లేదు. అట్లాంటి తిరుగుబాట్లను రాజకీయ పక్షాలు వుపయోగించుకొంటాయనేది సత్యమే. అల్లాగే పోలండులో ప్రజల దుర్భర పరిస్థితి, ఆ ప్రభుత్వమే కలవిస్తున్నట్లు - ప్రజల కష్టాలను ఇతరులెవరైనా ఆధారంగా చేసుకొనివుండవచ్చు. కాని అసలు సంగతి ప్రజల దుర్భర పరిస్థితుల సంగతేమిటి అనేదేగదా-ప్రజాసేవకులు ఆలోచించవలసింది. అంతేగాకుండా కమ్యూనిజం భూతలస్వర్గం కాదని, కార్మికుని అష్టదిగ్బంధన చేసినట్లు ఎంత నిర్బంధించినా - కుదరకుండా తిరగబడక తప్పదనికూడా చరిత్ర చెప్పుతుంది. ముఖ్యం యీ విధానంలో ఎచ్చట-ఎంతవరకు లోపం వుందో సోదరులు గ్రహించగల్గితే - వారు కార్మికులకు మంచి చేయకపోయినా - బాధలేదు కాని - నష్టం చేయకుండా వుండగలరు!

---



# సంయుక్త మహారాష్ట్రకు నాగపూర్ రాజధాని?

## ఢిల్లీలో ఆలోచన

● ఔరంగాబాద్ కావాలని

● పూనా వుండాలని

గూడా సూచనలు

* * *

బొంబయి నగరం కేంద్రప్రభుత్వపు ఏలుబడిలో అయిదు సంవత్సరాల కాలముంటుందనీ, ఆ పిమ్మట నగరం సంయుక్త మహారాష్ట్రంలో చేరుటయా, లేక కేంద్ర ప్రభుత్వపు ఏలుబడిలోనే ఉండుటయా, లేక నగరం ప్రత్యేక రాష్ట్రముగ నుండుటయా అనే అంశము ప్రజాస్వామ్య నిర్ణయంగా వుంటుందని ప్రధానమంత్రి జవహర్లాల్ నెహూృగారు బొంబయి నగరంలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశమున జూను మాడవ తేదీన నిష్కర్షగా పలికినారు. ఈ నిర్ణయాన్ని ప్రకటించుటకు పూర్వము సమావేశానికి వచ్చియుండిన యూ. ఎన్. ధేబరు, కాంగ్రెసు కార్యసంఘ సభ్యులైన మౌలనా అబ్దుల్ కలాం అజాదు (కేంద్రవిద్యాశాఖమంత్రి),

శ్రీ

బైరవరసు హనుమంతరావు

(బొంబయి)

గోవిందవల్లభపంతు (కేంద్రహోంమంత్రి), మొరార్జీదేశాయి (బొంబయి ముఖ్యమంత్రి) గార్లతో మరికొందరు కాంగ్రెసు ప్రముఖులతో ఆలోచించినారు.

ఆ నిర్ణయము బొంబయి మహారాష్ట్రులకు ఆశ్చర్యమును కలిగింపలేదుగాని పరితాపమును కలిగించినది.

నిర్ణయప్రకారమే పార్లమెంటు సెలక్టు కమిటీ రాజ్య పునర్నిర్మాణబిల్లును సవరించు

### ఔరంగాబాదు కావాలని కొందరు

ఇట్లుండ మహారాష్ట్రులలో తీవ్రభేదాభిప్రాయాలేర్పడినవి. కొందరు మరాఠావాడలోని ఔరంగాబాదు నగరాన్ని ముఖ్య నగరంగా ఉంచాలని సూచిస్తున్నారు. ఔరంగాబాదు సుప్రసిద్ధమైన అజంతా ఎల్లోరాగుహలకూ, ధవళగిరి (ప్రస్తుతము దాని పేరు దౌలతాబాదు) నగరానికీ సమీపం. ఈ వాదాన్ని సమర్థించేవారిలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కరు గారు ముఖ్యులు.

బొంబాయినుండి ఔరంగాబాదు నగరానికి వెళ్ళడానికి సామాన్యంగా, ప్రస్తుతపు బొంబయిరాష్ట్రంలోని — మరాఠీ నగరమగు జల్గాం ద్వారా వెళ్ళాలి. జల్గాం తూర్పు ఖాందేశ్ జిల్లాలో ముఖ్యనగరం. ఆ జల్గాం సంయుక్తమహారాష్ట్రానికి ముఖ్యనగరముగ నుండాలని తూర్పు, పడమటి ఖాందేశ్ జిల్లాలవారు కోరుచున్నారు. కాని ఈ కోరికకు ఎక్కువ బలంలేదు. ఎక్కువబలం లేకపోయినా ఈ రెండుజిల్లాలవారు పూనా కన్నా నాగపూరే



ఇటీవల హైదరాబాదులో బుద్ధ జయంతి పెద్దయెత్తున జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు ముఖ్యమంత్రి రామకృష్ణరావు అధ్యక్షత వహించారు. తెలుగుకవి దాశరథి పద్యాలు చదువుతున్నారు



గయలో బుద్ధజయంతి : టిబెట్, జపాన్, బర్మా మున్నగు దేశాలనుండి వచ్చిన భక్తులు దేవాలయంలోకి వుత్సవంగా పోతున్నారు.

● చిత్ర ప్రవర్తనలో ఆరితేరిన శంకరరావుదేవ

● రాజకీయ భరతనాట్య నిపుణుడు గాడ్గిల్

● ఎవరిదగ్గర వారిమాట మాట్లాడే దేవ్గరీకర్

నను అభిప్రాయము ప్రజావళికిగలదు. అందుచేత గుజరాతు, మహారాష్ట్రము, బొంబయి నగరములలోని భావిరాజ్యాంగ పద్ధతులు ఎలావుండాలనో ఆ ప్రకారము ఢిల్లీలో, బొంబయినగరాలలో ఆలోచనలు జరుగుచున్నవి.

### నాగపూరు రాజధాని

సంయుక్త మహారాష్ట్రమునకు, ఆ నిర్ణయ ప్రకారము విదర్భ, నాగపూరు ప్రాంతాల కాంగ్రెసు సంఘముల నిర్ణయాల ప్రకారము నాగపూరు ముఖ్య నగరంగా ఉంటుందనే యూహాగా ఉంది నేటివరకూ. పూనా నగరంలో కొన్ని కార్యాలయాలుంటవి. శాసనసభ సంవత్సరంలో రెండుమారులు నాగపూరులో జరిగితే ఒకమారైనా పూనాలో జరుగగలదనీ ఊహాగా వుంది.

ఈ విషయము రెండు వారాలలో పూర్తి నిర్ధారణ కావచ్చును.

ఉచితంగా ఉంటుందని వాదిస్తారు.

తమనగరం లభించకపోతే నాగపూరైనా, పూనాకైనా సరియే పూనాకైనా సరియేనని ఔరంగాబాదువారిలో అల్పసంఖ్యాకులు వాదిస్తారు. చాలవరకూ, మరాఠావాడలోని జనసామాన్యానికి పూనానగరమంటే ఏవగింపు

### పూనా అయితే పీష్వాల కుట్రలు వస్తాయని భయం

పూనా నగరంలోని ప్రముఖులు కొలుత రత్నగిరి మండలాన్నుండి వచ్చినవారనీ, పూనా నివాసులు ఎక్కువ మేధావులూ, స్వార్థపరులూ కాబట్టి వారితో మొత్తం మహారాష్ట్ర జనసామాన్యానికి లాభదాయకం కాదేమోనని, మరల పేష్వా పద్ధతులు (కుట్రలు) పైకి వస్తాయేమోనని మరాఠావాడా వారేగాక, ఖాందేశ్ జిల్లాలవారూ, పూనా, నాసిక్ జిల్లాలలోని జనసామాన్యము అనుకుంటున్నారు.

పూనాలోగాని, బొంబాయిలోగాని ఏ

—కొరవ 8 వ పేజీలో


## కామినీయా హేర్ ఆయిల్

"మృదువైన పరిమళముగలిగి, దట్టమైన శిరోజముల నభివృద్ధిచేయుట నిశ్చయము" అని భరతనాట్య తారక 'వైజయంతిమాల' చెప్పుచున్నది.

కామినియా తైలము నల్లనైన శిరోజములు, పొడవైన వెండ్రుకలు కాంతివంతమైన కురులు అభివృద్ధిచేసి, తలలో చుండును మాన్పును.




Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies,
P. B. No. 109, VIJAYAWADA-1.

# తెలుగులో అర్థజ్ఞానం కలుగుటకే సంస్కృతం!

## ఈ స్ఫీపమును తయారుజేసింది తానుగాదని డాక్టర్ గోపాలరెడ్డిగారి ఉద్ఘాటన

### కొన్ని శతాబ్దాల పరీక్షకు నెగ్గిన మనసాహిత్యం రేడియోలు, పత్రికలు, సినిమాలవల్ల తేలికైపోయిందని ఆవేదన

### విద్యాప్రమాణాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరణ

నాస్తు రాజుపాళెం బాపూజీ ప్రాచ్యమాధ్యమిక పాఠశాలకు, దానికిగా స్థానికాభివృద్ధి ప్రణాళిః క్రింద నిర్మించబడిన నూత్న భవనానికి, 2 తేది, ముఖ్యమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంలో గాంధీజీ చిత్రపటాన్నిగూడా ముఖ్యమంత్రిగారు ఆవిష్కరించారు.

గోపాలరెడ్డిగారు యీ ప్రారంభోత్సవానికి రాగానే గ్రామస్థులు బ్యాండు, మంగళతూర్యనాదాలతో వారికి స్వాగతంచెప్పి, వుత్సవంతో సభావేదికవద్దకు కొనివచ్చారు.

ప్రథమంలో జిల్లా బోర్డు స్పెషలాఫీసరు, కలెక్టరైన శ్రీ మొహిబుల్లాగారు స్థానికాభివృద్ధిపనులకు సంబంధించిన నివేదిక చదివారు. 1955—56లో 174 పనులు, 7 లక్షల 10 వేల డబ్బుతో ప్రారంభించబడినవని, అందులో లోగా ఆఖరుకు 165 పనులు పూర్తి అయినవని నివేదికలో తెల్పబడింది. అందులో 38 స్కూలుభవనాలు, 54 రోడ్లు, 11 ప్రసూతి వైద్యశాలలు, 7 గ్రంథాలయములు, 28 బావులు, 34 చిన్న పెద్ద బ్రిడ్జీలు నిర్మించబడినవని వివరించారు. రెండవ ప్రణాళిక క్రింద స్థానికాభివృద్ధికి కేటాయింపు జరుగలేదని, కేటాయింపు జరిగిన తర్వాత పనులు ప్రారంభింపబడునని వివరించారు. యీ నాస్తురాజుపాళెం ప్రాచ్య మాధ్యమిక పాఠశాల భవనం 20 వేల వ్యయముతో నిర్మింపబడిందని, అందులో 10 వేలు గ్రామస్థులు విరాళమిచ్చారని తెలియజేశారు.

టిని యిక్కడ వుండవన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థి, ఏ యితర స్కూళ్ళలో చదివే విద్యార్థికి తీసిపోడని, పైగా యిక్కడ చదివే విద్యార్థి వేరేస్కూలులో చేరే అవకాశమున్నదికాని, యితర స్కూలు విద్యార్థికి యిక్కడ ప్రవేశముండదని, దీనినిబట్టి యీ స్కూలు విశిష్టత విదితమవుతుందన్నారు. సంస్కృతం పరిపుష్టంగా వుంటే ఆంధ్రమూ పరిపుష్టంగా వుంటుందని, తెలుగులో ప్రవాది

## రాజుపాళెంలో ప్రాచ్యమాధ్యమిక పాఠశాల

లేనందువల్లనే ఇతరభాషలలో గూడా ప్రవాదిలేకుండా పోతున్నదని శ్రీ నాగేశ్వరరావు వెలిబుచ్చారు. విద్యార్థులందరూ సంస్కృతం పఠించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పంచాయితీ అధ్యక్షులు శ్రీ ఇరువూరు శ్రీనివాసులురెడ్డిగారు ముఖ్య మంత్రిగారికి పుష్పమాల సమర్పించారు. శ్రీ పాలిచర్ల రామిరెడ్డిగారు సన్మానపత్రం చదివారు. విద్యుచ్ఛక్తి మున్నగుగ్రామావసరాలు తీర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ మల్లూరు శేషయ్యగారు స్కూలు నిర్మాణకృషికి దోహదమిచ్చిన వారందరికీ నమస్కరించారు.

స్థాపకబ్రహ్మ శ్రీ అన్నారెడ్డి బలరామరెడ్డిగారు మంత్రిగా శ్రీ గోపాలరెడ్డిగారు జిల్లాకుచేసిన సేవను, అంకెలు, తేదీలతో కుతూహలం కల్గించేవిధంగా చెప్పారు.

### పెట్టినదానికి తగిన ఫలితముండాలనే దృష్టితో కొన్ని మార్పులు

**ప్రాచ్య విద్యాలయ విశిష్టత**

తర్వాత జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యం. నాగేశ్వరరావుగారు సంస్కృతం ఆవశ్యకతనుగూర్చి ముచ్చటించారు. సంస్కృతాంధ్రములంటారుగాని, ఆంధ్రి సంస్కృతములనరని, దానినిబట్టే సంస్కృతం ప్రాధాన్యత విదితమవుతుందని అన్నారు. పూర్వం అన్నీకంఠస్థం చేసేవారని, కాని యిప్పుడు ధారణగూడా న్యూనతనే అభిప్రాయం ఏర్పడిందని, అది మంచిదికాదని వెలిబుచ్చారు. నాస్తు రాజుపాళెం ప్రాచ్యమాధ్యమిక పాఠశాలలో బోధనా విషయములను వివరిస్తూ, యిక్కడ వారానికి 10 పీరియడ్లు సంస్కృతం చెప్పబడుతుందని, యితర స్కూళ్ళలో వుండే కిలాటకెళాసి (?) ట్రెయినింగు, పోలీసులాం

శ్రీ సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు తెలుగు విద్యార్థులు సంస్కృతం నేర్చుకోవలసిన అవసరాన్నిగూర్చి వుపన్యసించారు.

పిమ్మట ముఖ్యమంత్రిగారు వుపన్యసించారు. ప్రాచ్య విద్యాలయం ప్రారంభించే అవకాశం తనకిది ప్రథమమని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు. ఈ స్కూలు శ్రీ పాలిచర్ల రామిరెడ్డి ప్రభృతుల కృషి వల్ల వచ్చిందేగాని, మామూలు పరిస్థితుల్లో రాలేదని చెప్తూ, వారిని అభినందించారు. ఎవరు కుతూహలాన్ని, అభిరుచిని ఎక్కువగా ప్రదర్శిస్తారో, వారిని ప్రోత్సహించాలనేదే తమవిధానమన్నారు.

**గోపాలరెడ్డిగారు గోవిందరాజులనాయుడు**

సంస్కృతం నిర్బంధంగా ప్రవేశపెట్టిన



ములో తనపై వచ్చిన విమర్శలకు సమాధానం చెప్తూ,— యిది కొత్తగా తాను ప్రవేశపెట్టిందికాదని, అయిదేళ్లనాడు మద్రాసు

అందువల్ల ఇది ప్రవేశపెట్టింది సంస్కృతమంటే అభిమానముంటే గోపాలరెడ్డిగాదని. అప్పుడు విద్యాశాఖాధికారిగా వుండిన గోవిందరాజులునాయుడు ప్రభృతులని శ్రీ గోపాలరెడ్డిగారు వుద్ఘాటించారు. కనీసం సాహిత్యం తెలియని, దురభిప్రాయంవల్ల వ్యతిరేకప్రచారం చేశారని ముఖ్యమంత్రిగారన్నారు. ఈ సంవత్సరం ఆంధ్రలో అనుప్రాచ్యవిద్యాలయాలు తెరువబడుతున్నవని, తెలుగుజిల్లాలో నాస్తు రాజుపాళెం పాఠశాలే ప్రథమమని, సంస్కృతమంటే పెనుభూతమని, ఎందుకంటే అభిప్రాయం విద్యాశాఖలో వుండేదని, యిప్పటికిప్పుడు ఆ అభిప్రాయం మారుతున్నదని, ప్రస్తుతం ప్రభుత్వంకన్నో స్టేట్ వచ్చిన యిద్దరు డివిజనల్ యిన్స్పెక్టర్లు సంస్కృతి అభిమానులని, అందువల్ల మున్ముందు దానికి మంచి ప్రోత్సాహముంటుందని తాను ఆశిస్తున్నానని శ్రీ గోపాలరెడ్డిగారు ఆశాభావాన్ని వెలిబుచ్చారు. రాజేంద్రప్రసాద్ ఒక సంస్కృత పండితుని దగ్గరపెట్టుకొని దానికి ప్రాధాన్యమిస్తున్నాడని, రాజాజీ రామాయణం, భారతంలాంటి గ్రంథాలను పఠిస్తున్నారని.

ప్రభుత్వం పిలబస్ వ్రాయించిందని, దీనినిబట్టి తమిళనాడులో 40, ఆంధ్రలో 11 ప్రాచ్య విద్యాలయాలు వెలసినవని, రని, ప్రాచీనమైన సంస్కృతి, సాహిత్యాలమీద అభిరుచికల్గించడం అవసరమని, జారై

—కొరివ 9 వ పేజీలో


విజయవాడ - గుంటూరు - నెల్లూరు - మద్రాసు

## లారీ (పార్సిల్) రవాణా

మీ వస్తువులు భద్రంగా చేరాలన్నా - మీ సామాను సకాలంలో అందవలెనన్నా - సరసు రేట్లతో వెంటనే ఏర్పాటు చేసికొండి - ముఖ్యంగా చెప్పతగినది : మీరు బుక్‌చేయు ప్రతి వస్తువుకు మేము జవాబుదారీగా వుంటున్నాము. మా అల్‌ప్రూఫ్ లారీలో ఒకసారి మీ సామాను తెప్పించుకొని చూడండి.




## యు. బి. యస్. లిమిటెడ్, నెల్లూరు

—— గోడవున్-ఆఫీసులు ——

| | | | |
|---|---|---|---|
| నెల్లూరు : | బృందావీధి | — | : టెలిఫోన్ 52, |
| గుంటూరు : | 22/199 | - కన్నవారితోట : | ,, 171. |
| మద్రాసు : | 162, | - వాల్ టాక్స్‌రోడ్డు : | ,, 4440. |
| విజయవాడ : | యునైటెడ్ లారీసర్వీసు - బందరుకాల్వ | : | కృష్ణలంక. |

# నెల్లూరు వార్తలు

విసర్గుడు

### పట్టపగలు మోసం

### ఛైర్మెన్ ఎన్నిక

### పామూరు మహాసభ

### బజారు ధరలు

### సారంగధర

### కనకమ్మగారి కృతజ్ఞత

### గాదెపల్లి రామయ్య వందనములు


Vijaya Medical Stores

Chemists & Druggists

TRUNK ROAD (Gattupalli House) NELLORE

* * * * * *

This is a cheap and reliable House for all Medicines and Medical requirements.

విజయా మెడికల్ స్టోర్సు

ట్రంకురోడ్డు (గట్టుపల్లివారియిల్లు) నెల్లూరు

* * * * * *

సమస్తమైన ఇంగ్లీషు మందులకు, ఇతర వైద్యావసర వస్తువులకు నమ్మకమైన, చవకైన అంగడి. దయచేసి దర్శించ ప్రార్థన.


### రాపూరు తాలూకా సోషలిస్టు మహాసభ

# పెండ్లిండ్ల పురాణం

చిత్రగుప్తుడు

### గునుపాటివారి పెండ్లి

"అప్పిచ్చు వాడు, వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారు ఏరును ద్విజుడున్ చొప్పడిన యూర నుండుము చొప్పడకున్నట్టి యూర చొరకుము సుమతీ"

### మెట్టావారి పెండ్లి

### కంటాబత్తిన విందు



2 తేది నాడు రాజుపాళెం బాపూజీ ప్రాచ్య మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవం జరిగినపుడు ముఖ్యమంత్రి డాక్టర్ గోపాలరెడ్డిగారిని పాలిపర్తి రామిరెడ్డిగారు పుష్పమాలాలంకృతులనుగావిస్తున్నారు.

ఆంధ్ర భావతరంగాలు

# నాయకులెవరైనా, రంగా-గోపాలరెడ్డి గారలు విడివడగూడదు

గత 24 వ తేది రంగాగారు నెల్లూరు రాగను రాజకీయ ప్రాధాన్యత కల్పించబడింది. కాని మాకు తెలిసినంతవరకు అలాంటిదేమీ లేదు. పత్రికా విలేఖరులు లేరు, రహస్య సంప్రదింపులు జరుగలేదు. వారు యిచ్చియుండిన నాలుగైదు గంటలలో వారితో మాటలాడుచున్నవారు, వారంటే అభిమానమున్న వారంతా వచ్చి వారి సహ్యాసంవారి అనుభవాలు, భూదానం పూరణాలు మున్నగు విషయాలను అడిగి తెలుసుకున్నారు. చర్చించారు. అంతే గాని పార్టీ రాజకీయాలు చర్చించలేదు.

విశాలాంధ్రలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం విషయంలో కూడా కొన్ని వార్తలు వెలువడినవి. పత్రికలలో ప్రకటించ బడుటవలనే అనుమానంతో ...

కాని గోపాలరెడ్డిగారంటే, గత పర్యాయం నాయకత్వ విషయంలో వున్న మనస్పర్థలు యీనాడు వీరిలో కనుపించవు. ...

గోపాలరెడ్డిగారు అధికారానికి వచ్చిన తర్వాత ...

# ★ పంచాయితీ ఎన్నికలు ★

### ఇనమడుగు

### కోవూరు ప్రెసిడెంటు

### తాటిపర్తి

### విడవలూరు

### కురిచేడు

### వరికుంటపాడు

### ఉదయగిరి

### వింజమూరు

### కనుపర్తిపాడు


మోడల్ ఫార్మసీ, విజయవాడ

